# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 11 సెప్టెంబర్ 2025 - గురువారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:07
సూర్యాస్తమయం - సా. 6:18
తిథి - చవితి మ. 12:46 వరకు
తరువాత పంచమి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - అశ్విని మ. 1:58 వరకు
తరువాత భరణి
యోగం - ధ్రువ సా. 5:01 వరకు
కరణం - భాలవ మ. 12:46 వరకు, భాలవ మ. 12:46 వరకు
వర్జ్యం - రా. 10:46 నుండి రా. 12:14 వరకు
దుర్ముహూర్తం - మ. 3:03 నుండి మ. 3:51 వరకు, మ. 3:03 నుండి మ. 3:51 వరకు
రాహుకాలం - మ. 1:44 నుండి మ. 3:15 వరకు
యమగండం - ఉ. 6:07 నుండి ఉ. 7:38 వరకు
గుళికాకాలం - ఉ. 9:09 నుండి ఉ. 10:41 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:31 నుండి తె. 5:19 వరకు
అమృత ఘడియలు - ఉ. 7:23 నుండి ఉ. 8:50 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:48 నుండి మ. 12:37 వరకు


సంపుటి: 2 సంచిక: 357 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, సెప్టెంబర్ 11 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# రక్షణ శాఖ భూములివ్వండి

## రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి
అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారుఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు..

మిగతాది 2లో...

# 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

## భారత్-రష్యా సైనిక విన్యాసాలు

ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..




రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్
'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో వారం రోజుల పాటు కసరత్తు
నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10** అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి.

మిగతాది 2లో...

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ
జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ
ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం



# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

## సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్10:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో...




# ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



**ఖాట్మండ్,సెప్టెంబర్10:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు.

మిగతా 2లో...

# రాజీనామా ప్రసక్తే లేదు..

ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్
ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య
బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్
పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి



వివరాలు 2లో

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

భారీ ఆదాయం కోల్పోవడమే
ప్రధాన అడ్డంకి అని వెల్లడి
స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్
రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల




వివరాలు 2లో

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు
సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు

మిగతాది 2లో...

# అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు
మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



వివరాలు 2లో

TO-DAY TELANGANA ఈరోజు తెలంగాణ

# ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%-%ఎస్‌ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది. రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్‌ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 'ఎక్సర్‌సైజ్ జాపడ్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి. రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

# రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా



తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం. లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

**భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి**

**స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు చైర్మన్ సంజయ్ అగర్వాల్**

**రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల**

దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెట్రోల్, డీజిల్‌లను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆదాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి ఈ రెండు ఇంధన ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధిస్తున్నాయి. ఈ రెండు పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోందని సంజయ్ అగర్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో, రాబడిని కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. గత వారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇదే విషయంపై స్పందించారు. చట్టపరంగా ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, అయితే తుది నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. "రాష్ట్రాలు అంగీకరించి, జీఎస్టీ కౌన్సిల్‌లో పన్ను రేటుపై ఏకాభిప్రాయానికి వస్తే, దానిని చట్టంలో చేర్చడం జరుగుతుంది" అని ఆమె పేర్కొన్నారు. 2017 జూలైలో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, ఆల్కహాల్ వంటి ఉత్పత్తులను దాని పరిధి నుంచి మినహాయించారు. అనేక రాష్ట్రాలకు వాటి మొత్తం పన్ను రాబడిలో 25 నుంచి 30 శాతానికి పైగా ఆదాయం పెట్రో ఉత్పత్తులపై విధించే వ్యాట్ ద్వారానే వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ కీలక ఆదాయ వనరును వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడమే ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారింది.

# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.

# రాజీనామా ప్రసక్తే లేదు..

## ఏం చేసుకుంటారో చేసుకోండి:

**రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు. కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు. తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.

# అవినీతి సొమ్మును కక్కిస్తాం


**రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు**

**మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**



నల్గొండ, సెప్టెంబర్10: కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు.

# బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్



హైదరాబాద్, సెప్టెంబర్ 10: బీజేపీ నేతలకు గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. తెలంగాణాలో ఇటీవల బీజేపీ కార్యవర్గం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకు వస్తే.. తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఆ పార్టీ నేతలకు ఎమ్మెలే రాజాసింగ్ సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లో గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మంచి మనిషి అని.. కానీ ఆయన రబ్బర్ స్టాంప్ అంటూ పెదవి విరిచారు. బీజేపీలోని కొంత మంది వ్యక్తులు.. తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీలో తప్పులు జరుగుతున్నాయని.. మరి ముఖ్యంగా కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు. ఇటీవల పార్టీ ఏర్పాటు చేసిన కమిటీలో 12 మంది వరకు సికింద్రాబాద్ పరిధిలోని వారికే పదవులు ఇచ్చారన్నారు. మరి జిల్లాలు, గ్రామీణ ప్రాంతంలోని కార్యకర్తల అవసరం మీకు లేదా? అంటూ బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కమిటీని రామచందర్ రావు వేశారా? లేకుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబితే ఈ కమిటీ వేసారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో తనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. వాళ్లందరూ ఫోన్ చేసి.. గతంలో మీరు చెప్పిన మాటలు నిజమవుతున్నాయని అంటున్నారన్నారు. పార్టీని నాశనం చేస్తున్నారంటూ తెలంగాణలోని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీపై సంతృప్తి ఉందా? అంటే లేదని ఎంపీలంతా చెబుతారన్నారు. దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి.. దేశం గురించి తనకు మాట్లాడే అవకాశం తనకు వచ్చిందంటే.. అదంతా కార్యకర్తల వల్లనేనన్నారు. గతంలో మహిళ తనపై వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. ఒకరిపై కామెంట్ చేసేటప్పుడు.. వాళ్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. కమిటీలో నియమించిన అశోక్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ.. అందుకు సంబంధించిన పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. గతంలో రాంచందర్ రావు నివాసం వద్ద సైతం అశోక్ అవినీతిపై చర్చ జరిగిందని గుర్తు చేశారు.

# ఆ భూముల జోలికి వెళ్లబోం హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన



**హైదరాబాద్:** ప్రైవేట్ భూ వివాదాలకు తాము దూరమని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే తమ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. తుక్కుగూడలో వర్టెక్స్ సంస్థ చెరువులను ఆక్రమించగా.. వారిపై కేసులు నమోదు చేసి నిర్మాణాలు కూల్చివేశామని తెలిపారు. దళారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా మరోసారి తమ విధివిధానాలను స్పష్టం చేసింది. ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల జోలికి వెళ్లబోమని తేల్చి చెప్పింది. అదే సమయంలో, చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. తుక్కుగూడ మున్సిపాలిటీలోని వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ, చైతన్య రెడ్డి అనే మహిళ మధ్య ఉన్న భూ వివాదంపై హైడ్రాపై ఎదురైన ఆరోపణల నేపథ్యంలో స్పష్టతనిచ్చారు. ఈ వివాదం పూర్తిగా ప్రైవేట్ వ్యవహారమని పేర్కొంటూ.. ఇరు పక్షాలను ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారణ నిర్వహించింది. వర్టెక్స్ సంస్థ సూరం చెరువు, కొత్తకుంట చెరువులలో అక్రమ నిర్మాణాలు చేపట్టిందని, మట్టి పోసి ఆక్రమించిందని హైడ్రా గుర్తించింది. ఈ అక్రమాలను తీవ్రంగా పరిగణించి వర్టెక్స్ సంస్థపై రెండు కేసులు నమోదు చేసి, సూరం చెరువులోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ఈ చర్యలు తమ అధికార పరిధిలోనే ఉన్నాయని హైడ్రా తెలిపింది. ఇక చైతన్య రెడ్డి తన భూమిలోంచి వర్టెక్స్ సంస్థ అక్రమంగా రోడ్డు వేసిందని చేసిన ఆరోపణ ఒక ప్రైవేట్ వివాదమని, దీనిని ఇద్దరూ పోలీసు లేదా న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించింది. చైతన్య రెడ్డి ఇప్పటికే దీనిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని హైడ్రా పేర్కొంది. చైతన్య రెడ్డి తన సమస్య పరిష్కారం కోసం సుంకరి నరేష్ అనే వ్యక్తికి రూ. 50 లక్షలు చెల్లించానని, అతడు దళారీగా వ్యవహరించాడని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా ఇరు పక్షాలను ఎదురెదురుగా విచారించింది. ఈ వ్యవహారంపై లోతుగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో హైడ్రా కేసు నమోదు చేసింది. సుంకరి నరేష్‌ను బార్ కౌన్సిల్ నుంచి తొలగించారని అతడు సాంకేతిక కారణాలతో స్టే తెచ్చుకున్నారని కూడా హైడ్రా వెల్లడించింది. తమపై బురద చల్లడానికి సుంకరి నరేష్ వంటి వ్యక్తులు చేస్తున్న లేనిపోని ఆరోపణలను హైడ్రా తీవ్రంగా ఖండించింది. ఈ దళారీ వ్యవహారంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చుతారని ఆశిస్తున్నట్లు తెలిపింది. ప్రజలు దళారుల మాయమాటలు నమ్మవద్దని వారి చేతిలో మోసపోవద్దని హైడ్రా విజ్ఞప్తి చేసింది. తమ విధులకు మాత్రమే పరిమితమై, ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించింది

# గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదు



**హైదరాబాద్ :** కాళేశ్వరంలో భాగమైన తుమ్మిడిహట్టి నుంచి ఎత్తిపోతల జరగాల్సిందే.. గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కె .వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డితో కలిసి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జల సౌధలో జరిగిన సమీక్షలో ఓ మంచి మాట చెప్పారు. వానా కాలం ముగియగానే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లకు మరమ్మత్తులు చేయిస్తామని ఉత్తమ్ ప్రకటించారు. మేము మొదట్నుంచి మరమ్మత్తుల్లో ఆలస్యం ఎంత మాత్రం వద్దని చెబుతూనే ఉన్నాం. మేడిగడ్డ బ్యారేజ్‌కే మరమ్మత్తులు అవసరముంటాయి. అన్నారం, సుందిళ్లకు అవసరం ఉండకపోవచ్చు. ఒక వేళ ఉన్నా ఇబ్బందేమీ ఉండదు. తుమ్మిడిహట్టి దగ్గర నుంచి నీళ్లు ఎత్తిపోయాలంటే రెండు చోట్ల లిఫ్టులు అవసరం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. 152 మీటర్ల ఎత్తున గోదావరి జలాల తరలింపునకు మహారాష్ట్ర అంగీకరించే ప్రసక్తే లేదు. ఏపీ, మహారాష్ట్ర, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా 152 మీటర్ల ఒప్పందాన్ని సాధించలేక పోయారు. ఇప్పుడు ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉన్నారు. ముంపు ఎక్కువుంటుందని ఆయన 152 మీటర్లకు అస్సలు ఒప్పుకోవడం లేదు. ప్రాజెక్టులకు ఏం జరిగినా భాద్యత ఓనర్‌దే అని ఎన్డీఎస్ఏ చట్టంలోనే ఉంది అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ చేశారు. మేడిగడ్డ మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి.. అన్నారం, సుందిళ్ళకు ఏం కాలేదు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తీసుకువస్తే చాలా మంచిది. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తేవాలన్నా లిఫ్ట్ చేయాల్సిందే. సీఎం రేవంత్ రెడ్డి లిఫ్ట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు. 152 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు అసాధ్యం. కేంద్రంలో, మహారాష్ట్రలో, ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సాధ్యం కాలేదు. ఇప్పటికైనా మూడు బ్యారేజీలు రిపేర్ చేపించండి. ఉమ్మడి కరీంనగర్, మెదక్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల రైతులకు యాసంగి పంటకు నీళ్లు ఇవ్వండి. మేడిగడ్డ పిల్లర్లు రిపేర్ చేస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఉత్తర తెలంగాణ జిల్లాల రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# తగ్గనున్న సిమెంట్, స్టీల్ ధరలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అ'ధన'పు భరోసా




**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ఒకే విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఒక్కో ఇంటికి 180 బస్తాల వరకు సిమెంట్, 1500 కిలోల స్టీలు అవసరమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సిమెంట్ బస్తా ధర మార్కెట్‌లో రూ.350 వరకు ఉంది. స్టీలు టన్నుకు రూ.5500 నుంచి 5700 వరకు అమ్ముతున్నారు. ఈ సామగ్రిని 28 శాతం జీఎస్టీతో(గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఈ నెల 21 వరకు విక్రయించనున్నారు. ఆ తర్వాత నుంచి పది శాతం జీఎస్టీ తగ్గుతుంది. దీంతో సిమెంట్?పై రూ.35 వరకు(బస్తాపై), స్టీలుకు టన్నుకు రూ.550ల వరకు ఆదా అవుతుంది. ఈ విధంగా ఇంటి నిర్మాణం పూర్తయ్యేవరకు రూ.7 వేల వరకు లబ్ధిదారుడుకు మిగులుతుంది. ఇదిలా ఉండగా ఇప్పటికీ ఇంటి నిర్మాణాలు ప్రారంభించని వారు వేగంగా పనులు మొదలుపెట్టాల్సి ఉంది. వేధిస్తున్న ఇసుక సమస్య : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తున్నప్పటికీ లభించక లబ్ధిదారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్థానికంగా వాగుల్లో ఉన్నటువంటి ఇసుకను ఇప్పటికే కొందరు ఊడ్చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెక్‌డ్యాంలు, వాగుల్లోకి ఇసుక మళ్లీ వచ్చింది. ఆయా వనరుల్లో నీరు ఉండడం వల్ల ఇసుకను తీసుకోవడానికి అవకాశం లేదు. మరో 20 రోజుల తర్వాత మాత్రమే తీసుకోవడానికి వీలుంటుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముందునుంచే జాగ్రత్త పడాలి. లేదంటే మళ్లీ వాగుల్లోని ఇసుక దళారుల పాలయ్యే అవకాశం ఉంది. కేంద్రం జీఎస్టీ(వస్తుసేవల పన్ను)ని ఇటీవల సవరించింది. సిమెంట్, స్టీలుపై ఉన్నటువంటి 28 శాతం జీఎస్టీని 18 శాతానికి కుదించింది. ఈ సామగ్రిని ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేపడుతున్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఒక్కో ఇంటిపై కనీసం రూ.10-15 వేలు ఆదా కానున్నాయి. కామారెడ్డి జిల్లాకు సంబంధించి ఈ ఏడాది 12,090 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో 11,883 ఇళ్లను మంజూరు చేయగా.. సుమారు 6 వేల ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. మిగతా వారు వివిధ రకాల కారణాల వల్ల ప్రారంభించలేదు. అందులో సిమెంట్, స్టీలు ధరల ప్రభావం కూడా ఉంది. అర్హుల గుర్తింపు ప్రక్రియ : గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కారణంగా కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 1500 ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం వారికి కొంత పరిహారాన్ని ప్రకటించింది. ఇటీవల జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఇళ్లు ధ్వంసమైన వారిలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను ఆదేశించారు. దీంతో అధికారులు అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వశక్తి సంఘాలతో రుణాలు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మాణాలు మరింత వేగంగా పూర్తి చేసుకునేందుకు సెర్ప్ సంస్థ ద్వారా పలు జిల్లాల్లో ప్రత్యేక రుణాలను అందిస్తున్నారు. ఇప్పటికే దీనిపై లబ్ధిదారులకు అధికారులు అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఎస్‌హెచ్‌జీల తీర్మానం మేరకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామైక్య సంఘాల ద్వారా లబ్ధిదారులకు లోన్?లు మంజూరు చేస్తున్నారు.

# బాసర ఆలయ అభివృద్ధికి చర్యలు



**బాసర, :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి పరుస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అమ్మవారి ఆలయానికి ఆరు ఎకరాలకు పైగా విశాలమైన భూమి ఉందని, భవిష్యత్తులో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు వెళ్తామని అన్నారు. సుమారు 190 కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు చెప్పారు. ఆలయాన్ని నాలుగు విడతలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. 2027 వ సంవత్సరంలో గోదావరి పుష్కరాలు రానున్న దృష్ట్యా ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు నది తీరం వద్ద టూరిజం శాఖ తరపున అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గోదావరి నది తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద ప్రవేశించి గోదావరి నది తీరం వద్ద బాసర పుణ్యక్షేత్రం కొలువై ఉండడంతో గోదావరి పుష్కరాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ గూడెం నగేష్, ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఆలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పోలీసు అధికా రులు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. బాసర పాప హరేశ్వర ఆలయ సమీపాన 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం సంక్షేమ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. అలాగే వర్షాలతో దెబ్బతిన్న పంటలను మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. పుణ్యక్షేత్రం కావడంతో ముప్పయి పడకల ఆసుపత్రి అవసరం ఉన్న దృష్ట్యా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేద్దాం

**- కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి**



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల (చాకలి) ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ లెనిన్ నగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్ర జెండా పట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుముకు చుట్టి,రోకలిగొండ చేతబట్టి తన భూమిని కాపాడుకునేందుకు కమ్యూనిస్టుల సాయంతో విసునూరు దొర రామచంద్రారెడ్డిని ఆయన అనుచరులని ఉరికించుకుంటూ కొట్టిన వీర నారీమణి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని సూర్యపేట జిల్లాలో కొనసాగిస్తూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెలికిదీసి నిరుపేదలకు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పంచుతామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాకు గురయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాకు గురైన భూములను వెలికితీసి పేదలకు పంచుతామని హామీ ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. మా పోరాట ఫలితంగా కుడ కుడ 126 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో కబ్జాదారులను కలెక్టర్ గారు ఖాళీ చూపించారు అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీసి ప్రభుత్వ అవసరాలకు లేదా పేదలకు ఉపయోగపడేలా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత,కోశాధికారి మోటకట్ల జయమ్మ, టియుసీఐ నాయకులు పుప్పాల అంజయ్య, గంట జలేందర్, బాలస్వామి, ఐతరాజు పద్మ,గౌరమ్మ, రహమతి, మీనాక్షి, పద్మ, పర్వీన్,శ్రీదేవి, ధనలక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి**

**కొత్త రోడ్లు వేయాలి - సిపిఎం**




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలో ఉన్న96 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు సూర్యాపేట పట్టణంలోని96 డబల్ బెడ్ రూమ్ ఇల్లు మిగిలి ఉన్నాయని వాటిని అరలే నా పేదలందరికీ పంపిణీ చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లన్నీ సైతం వదలకుండా ఇస్తానుసారం రోడ్లను పగలగొట్టి పైపులు వేసిన గుప్తాదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని అన్నారు. తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలన్నారు. 9వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జాంగిర్, మామిడి సుందరయ్య, షేక్ సైదులు, పిట్టల రాణి, మల్లయ్య, జానకి రాములు, వట్టె ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**సమాజంలో గురు - శిష్య బంధం ఎంతో పవిత్రమైనదని , విద్యార్థులకు సరైన విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తులో సత్ప్రవర్తన కలిగిన పౌరుడిగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు .**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గురుపూజోత్సవం 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడుగా ప్రయాణం మొదలుపెట్టి రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా, యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ గా ఎన్నో గొప్ప పదవులు పొంది ఉన్నారని, వారిని



స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లను ఎంతగానో పెంచారని అలాగే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఫలితాల్లో కూడా ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నారని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించేందుకు ఎప్పటికప్పుడు వారి సామర్థ్యాలు పెంచుకొని,నూతన భోధన పద్ధతులు నేర్చుకొని విద్యార్థులను నవీన సాంకేతిక వైపు ఆలోచించేలాతయారు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు నిజజీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలు తెలుసుకొని ఆవిష్కారణత్మక ఆలోచనల వైపు ముందడుగు వేసే విధంగా అప్లికేషన్ మెథడాలజీని ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ముందంజలోకి తీసుకొని రావాలని అలాగే విద్యార్థులకు ఏదైనా ఒక సబ్జెక్టు పై ఆసక్తి ఉంటే వారిని ఆ సబ్జెక్టుపై పూర్తి అవగాహన తెచ్చుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గొప్పదని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కష్టపడుతున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తదుపరి జిల్లాలో ఎంపికైన 40 మంది ఉత్తమ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలు అందజేశారు జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్,కోఆర్డినేటర్లు శ్రావణ్ కుమార్,రాంబాబు,పూలమ్మ,జాతీయ అవార్డు గ్రహీత మారం పవిత్ర,రాష్ట్రీయ అవార్డు గ్రహీతలు చత్రు నాయక్, యల్లయ్య,మండల విద్యాధికారులు, హెడ్మాస్టర్లు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది,తదితరులు ఈ కార్యక్రమం కి హాజరయ్యారు.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఫైర్ జగన్ అసలు నీకు సిగ్గుందా



**అనంతపురం:** 'ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే.. అసెంబ్లీకి వస్తానంటున్న నీకు సిగ్గుందా..?' అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఫైర య్యారు. ఆయన మంగళవారం నగరం లోని ఎమ్మెల్యే అమిలినేని సురేం ద్రబాబు ఇంటి వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా అడుక్కునేది కాదనీ, ప్రజలు ఇచ్చేదన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చేది కాదన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిని అడిగి అయినా.. జగన్‌కు కావాలంటే ఆ పోస్టు ఇప్పిస్తామంటూ రాజు ఎద్దేవా చేశారు. ఇప్పటికే అన్నీ ఫిల్ చేశామనీ, జగన్ దరఖాస్తు చేసుకుంటే డైరెక్టర్ పోస్టు ఇస్తామన్నారు. రాయలసీమ గడ్డపైనే పుట్టి ఉండుంటే... జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. జగన్ ఆత్మగౌరవానికి ఏమాత్రం భంగం కలిగించమనీ, దమ్ము, ధైర్యం ఉంటే... అసెంబ్లీకి రావాలన్నారు. టీడీపీ, కూటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్ పథకాలపై జగన్ ఎన్ని అబద్ధాలు చెప్పినా.. ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మద్యం కేసులో ఎంతోమంది అనంతపురం జిల్లా నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయన్నారు. త్వరలో నిగ్గు తేలిస్తే... జిల్లాకు పట్టిన దరిద్రం పోతుందన్నారు.

## జగన్‌ను తిడితే పదవులు వస్తాయని పోటీ పడుతున్నారు




**అమరావతి:** జగన్ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ద్వారా పదవులు వస్తాయని పలువురు నేతలు పోటీ పడి మరీ నోరు పారేసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. జగన్ కాలిగోటికి సరిపోని వారు కూడా ఆయన్ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి విమర్శల స్థాయి గుర్తించాల్సిన ఉందని పేర్కొన్నారు. నెల్లూరులో కాకాణి గోవర్ధన్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వంపై రైతులు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఏపీ సీఎం చంద్రబాబుకు వైసీపీ నిరసనతో అర్థమైందని అన్నారు. ఇటీవల జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రభుత్వం పోలీసులు అడ్డంపెట్టి నీరుగార్చాలని చూసిందని తెలిపారు. ప్రతిచోట నోటీసులు జారీ చేయడం, హౌస్ అరెస్టులు విధించడం, కేవలం 15 మందితోనే ర్యాలీ నిర్వహించాలన్న నియమాలను కఠినంగా అమలు చేయడం ద్వారా నిరసనకు అడ్డంకులు వేయాలని ప్రయత్నించారని విమర్శించారు. అంతటితో ఆగకుండా అర్ధరాత్రి 1.29 గంటలకు వాట్సాప్ ద్వారా మొబైల్‌కు నోటీసులు పంపించారని అన్నారురైతు సమస్యలపై దృష్టి పెట్టకపోవడం, ప్రభుత్వ బాధ్యతల్లో లోపమని కాకాణి అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ మైనింగ్, భూ కబ్జాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. ఏపీఐఐసీ భూములను అక్రమంగా కబ్జా చేసి సిలికాన్ తవ్వకాలను చేపడుతున్నారని అన్నారు.


## పూర్వ జన్మ సుకృతం అందుకే



**తిరుమల, సెప్టెంబర్ 10:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరుకుని.. ఆనంద నిలయం కొలువ తీరిన శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్‌కు టీటీడీ అధికారులు తీర్థ ప్రసాదాలు అందించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. తాను టీటీడీ ఈవోగా రెండో సారి బాధ్యతలు చేపట్టడం పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. తనకు మరోసారి ఈవోగా పని చేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని స్పష్టం చేశారు. కాలినడకన తిరుమలకు వచ్చే సమయంలో భక్తుల నుంచి తాను ఫీడ్ బ్యాక్ తీసుకున్నట్లు వివరించారు. హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృత్తంగా నిర్వహిస్తామని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. టీటీడీలోని అన్ని విభాగాల సిబ్బంది చిత్త శుద్ధితో పని చేస్తూ.. భక్తులకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సేవలందిస్తున్నా..ఇంకా మార్పులు చేసి సేవలందించాల్సి ఉందన్నారు. తమకు అందుతున్న సేవల పట్ల టీటీడీకీ భక్తులు ఫీడ్ బ్యాక్ ఇస్తే.. వారీ సూచనల మేరకు మరింత మెరుగైన సేవలందిస్తామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

## సూర్యాపేట జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట:** నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే. సీతారామరావును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ సూర్యపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 377 ను విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లాలో ఖాళీగా ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ పోస్టులో కే. సీతారామారావు ను బదిలీ పై నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతారామారావు నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# చంద్రబాబు పై ధ్వజమెత్తిన జగన్



ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా. అంటూ ప్రశ్నించారు. గత ఏడాదిగా ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. ఉల్లి, టమాటా, చీని రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడూ రోడ్డెక్కలేదని జగన్ తెలిపారు. పాలన ప్రజల కోసమా.. దోపిడీదారుల కోసమా. 'ఏపీలో రైతులకు ఎరువులు అందట్లేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేశాం. ప్రభుత్వం ఉందా..? లేదా..? అనే సందేహం కలుగుతోంది. దోచుకో, పంచుకో, తినుకో అన్నవిధంగా ప్రభుత్వ తీరు ఉంది. ప్రభుత్వం కనీస బాధ్యతను కూడా నిర్వర్తించడం లేదు. లాండ్ ఆర్డర్ మెయింటేన్ చెయ్యట్లేదు. ప్రజలు గొంతు విప్పే పరిస్థితి లేదు. రెడ్ బుక్ అంటూ ప్రజల గొంతు నొక్కుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ లేవు. ఏపీ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. ప్రజలకు అందాల్సిన విద్య, వైద్యం, వ్యవసాయం.. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీకి గురవుతున్నాయి. కూటమి పాలన ప్రజల కోసమా.. లేక దోపిడీదారుల కోసమా.' అని జగన్ ప్రశ్నించారు.
కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు'ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తున్నాయి. రైతుల కోసం పోరాడితే అర్ధరాత్రి నోటీసులు ఇచ్చారు. రైతుల కోసం పోరాటం చేయడం తప్పా. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మీరు ఎరువుల స్కామ్ చేయకపోతే ఈ పరిస్థితి వచ్చేదా..? రెండు నెలలుగా రైతులు అవస్థలు పడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోంది. ఇంత అధ్వానమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది. మా ప్రభుత్వ హయాంలో ఎన్నడూ రైతులు రోడ్డెక్కలేదు. అప్పుడు లేని రైతు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి. రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..? మీరు ఎరువుల్ని అందించి ఉంటే, ఈ పరిస్థితి ఉండేదే కాదు. మేం రైతులకు మంచి చేయాలనుకున్నాం. అందుకే రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూశాం. ఆర్‌బీకేలను గాలికొదిలేశారు. ఈ క్రాప్, పీఏసీలను నిర్వీర్యం చేశారు. పంట నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. రైతులకు సున్నా వడ్డీ పథకం ఆపేశారు. ఎరువులను టీడీపీ నేతలే పక్కదారి పట్టించారు. ఎరువుల కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. బ్లాక్ మార్కెటింగ్‌పై ప్రభుత్వ చర్యలు లేవు' అని జగన్ అన్నారు. అవినీతికి పరాకాష్ట'సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పప్పులు, బెల్లాలకు అమ్మేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం.. లెక్కలేనితనం, అవినీతికి పరాకాష్ట. ప్రభుత్వ కళాశాలలు, ఆస్పత్రులు ప్రభుత్వ బాధ్యత. మేము ఐదేళ్లలోనే ప్రతీ జిల్లాకూ ఓ ప్రభుత్వ ఆస్పత్రి తీసుకొచ్చాం. 2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా.. ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కట్టలేదు. సీఎం చంద్రబాబు ఏదైనా బావిలో దూకి చావాలి' అంటూ జగన్ ధ్వజమెత్తారు.

# సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం: సీఎం చంద్రబాబు




**అనంతపురం, సెప్టెంబర్ 10:** 2024 ఎన్నికలు చరిత్రను తిరిగరాశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ సభ రాజకీయాలు, ఓట్లు కోసం కాదన్నారు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టున్నామని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని చెప్పేందు తాము అనంతపురానికి వచ్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను– సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని.. బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు అని అభివర్ణించారు. 57 శాతం మంది ప్రజలు ఓట్లేశారని.. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చిందని.. 164 సీట్లు కూటమికి ఇచ్చి ప్రతిపక్షానికి హోదా కూడా లేకుండా చేశారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రజా వేదికను కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందన్నారు. అవినీతి అక్రమాలు, అప్పులు, తప్పుడు కేసులతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన పెట్టుబడులను తరిమేసి.. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం దాదాపు 93 పథకాలను నిలిపి వేసిందని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ గా హామీ ఇచ్చాం. అధికారంలోకి రాగానే ఈ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారన్నారు. పెన్షన్ల, సూపర్ సిక్స్‌పై నాడు వాళ్లు ఏమన్నారో గుర్తుందా అంటూ ప్రజలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అంటే హేళన చేశారన్నారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమని పేర్కొన్నా రన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారని చెప్పారు. ఇంకా చెప్పాలంటే.. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారంటూ గత వైసీపీలోని పెద్దలు చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని తెలిపారు. సూపర్ సిక్స్–సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. నేపాల్ దేశంలో ఆందోళనలు జరుగుతున్నాయని.. అక్కడ మన తెలుగువాళ్లు 200 మంది చిక్కుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని స్వస్థలాలకు తిరిగి తీసుకురావడానికి మంత్రి లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఆయన రియల్ టైమ్ గవర్నెన్సులో ప్రతీ క్షణం సమీక్షిస్తూ చిక్కుకు పోయిన వారిని వెనక్కు రప్పించే ప్రయత్నంలో ఉన్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

# డిప్యూటీ సీఎం ఫొటోపై పిటిషన్ కొట్టివేసిన హైకోర్ట్



**అమరావతి:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటు చేయకూడదని నిషేధం ఎక్కడ ఉంది? అని ప్రశ్నించింది. రాజకీయ దృష్టితో, ఉద్దేశపూర్వకంగా పిటిషన్ దాఖలైందని అభిప్రాయపడింది. అయితే, ప్రజాహిత ప్రయోజనాల కోసం చట్టబద్ధంగా కోర్టును ఆశ్రయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోర్టు స్పష్టం చేసింది. సమాజానికి మేలు చేసే విధంగా, నిజమైన ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించిన పిటిషన్లను మాత్రమే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ తీర్పుతో పాటు, రాజకీయ లక్ష్యాలతో కోర్టులను వేదికగా మార్చే ప్రయత్నాలు మంచిదికాదని ధర్మాసనం హెచ్చరించింది. కాగా, డిప్యూటీ సీఎం ఫొటోను ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టబద్ధమైన అనుమతులు లేకుండా ప్రదర్శిస్తున్నారంటూ రైల్వే విశ్రాంత ఉద్యోగి వై.కొండలరావు ఈ పిల్ దాఖలు చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట విధానం తీసుకొచ్చేవరకు కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం ఫొటో తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, ఈ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్‌ను కొట్టివేసింది.

# రెడ్‌బుక్‌లో చాలా ఉన్నాయ్



**అమరావతి:** విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ సంచలన వాఖ్యలు చేశారు. టీడీపీ పార్టీ ఆఫీసంటే అది కార్యకర్తల కార్యాలయమే అన్నారు. సీఎం చంద్రబాబుని కలవాలంటే అప్పాయింట్‌మెంట్ అవసరంకానీ.. పార్టీ ఆఫీసుకు ఎవరు ఎప్పుడొచ్చినా అందుబాటులో ఉండి ఫిర్యాదులు తీసుకుంటామని వెల్లడించారు. ఢిల్లీ బీజేపీ ఆఫీసు కన్నా టీడీపీ ఆఫీస్ పెద్దగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ఎందుకు ఓటేసిందో వైఎస్ జగన్‌నే అడగాలన్నారు. 2029 ఎన్నికల్లో కూడా మోదీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. అలాగే తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్‌ని కూడా కలుస్తానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అక్కను కవితను టీడీపీలో తీసుకోవడమంటే.. జగన్‌ని పార్టీలో చేర్చుకోవడమేనని పేర్కొన్నారు. తాను 2024 ఎన్నికలకు ముందు అక్రమార్కులకు 'రెడ్ బుక్'తో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రెడ్‌బుక్‌లో చాలా ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా బయటికి తీసుకొస్తానన్నారు. వైసీపీ నేతలెవరూ అవినీతి జరగలేదని చెప్పడం లేదు. దొరికిపోతానన్న భయంతోనే మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్. జగన్ బెంగుళూరులో ఉన్నారన్నారు. తెలంగాణపై టీడీపీ ఫోకస్ చేస్తోందని.. త్వరలో పార్టీని బలోపేతం చేయడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీపై పార్టీ అధినేత నిర్ణయం తీసుకుంటారన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలను బూత్ స్థాయికి తీసుకెళ్లాలని ప్రధాని సూచించారన్నారు. స్వదేశీ వస్తువులను ప్రమోట్ చేయాలని ప్రధాని చెప్పినట్లు లోకేష్ తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి వివరాలు తెలుసుకున్నారు. అక్కడి అధికారులు లోకేష్‌కు వివరాలు తెలియజేశారు. ఇప్పటివరకు 215 మంది తెలుగువారు నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో చిక్కుకున్నట్లు సమాచారం. ఈ సమస్యపై నారా లోకేష్ సత్వరమే స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు .కేంద్రంతో సంప్రదించి బాధితులను స్వస్థలాలకు చేరుస్తామని హామీ ఇచ్చారు. నేపాల్‌లో చిక్కుకున్న బాధితులతో మంత్రి లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నేపాల్ చిక్కుకున్న సూర్యప్రభతో మాట్లాడారు. అక్కడి పరిస్థితిని లోకేష్‌కు సూర్య ప్రభ వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి నేపాల్ వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని తెలిపారు కాఠ్మాండూ నుంచి విశాఖపట్నంకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి నేపాల్‌లో చిక్కుకున్న వారిని రాష్ట్రానికి రప్పించాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు . బాధితులకు తక్షణ సహాయం అందించాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి వారి క్షేమ సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# అనకాపల్లి జిల్లాలో గిరిజనులు వినూత్న నిరసన



**అనకాపల్లి, సెప్టెంబర్ 10:** బిల్లులు చెల్లించడం లేదుంటూ రహదారి పనులను కాంట్రాక్టర్ అర్థాంతరంగా నిలిపి వేశారు. దీంతో రహదారి మార్గం లేక.. గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు పూర్తిగా బురదమయం కావడంతో.. గిరిజనులు వినూత్న నిరసనకు దిగారు. ఆయా గ్రామస్తులంతా రహదారి మార్గంలో అర్ధనగ్నంగా కూర్చోని నిరసన చేపట్టారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలోని రావికమతం మండలం చినపాచిల, ఆర్జాపురం గ్రామాల్లో చోటు చేసుకుంది. ప్రభుత్వం చొరవ తీసుని.. 8 వేల మంది కష్టాలను తీర్చాంటూ వారంతా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రహదారులను పట్టించుకోలేదన్న సంగతి అందరికి తెలిసిందే. కూటమి ప్రభుత్వం కొలువు తీరన తర్వాత.. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం రహదారుల నిర్మాణం చేపట్టింది. రహదారుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్ట ర్లకు చెల్లింపులు చేసుకొంటూ వస్తుంది. అందులోభాగంగా కొంత ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్.. రహదారి పనులను మధ్యంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి ముఖ్యంగా అనారోగ్యం బారిన పడిన గిరిజనులను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు సరైన రహదారి సైతం లేక పోవడంతో.. గిరిజనులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని..తమ కష్టాలను తీర్చాలంటూ ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

TO-DAY TELANGANA తెలంగాణ

# సుప్రీం కోర్టులో నేపాల్ ప్రస్తావన
# భారత రాజ్యాంగంపై సీజేఐ జస్టిస్ గవాయ్ ప్రశంసలు

: రాష్ట్ర శాసనసభల బిల్లులకు గవర్నర్ల ఆమోదం అంశంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తాజాగా నేపాల్ ప్రస్తావన తెచ్చారు. తనకు భారత రాజ్యాంగం గర్వకారణమని వ్యాఖ్యానించారు. 'ఒక్కసారి మన చుట్టూ ఉన్న దేశాల్లో ఏం జరుగుతోందో చూడండి.. మన రాజ్యాంగాన్ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. చీఫ్ జస్టిస్ అభిప్రాయంతో మరో న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ సేత్ కూడా ఏకీభవించారు. బంగ్లాదేశ్‌లో నిరుడు జరిగిన ఘటనలను గుర్తు చేశారుఇక విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. బిల్లులకు సంబంధించి గవర్నర్లకు ఉన్న అధికారాలను సమర్థించే ప్రయత్నం చేశారు. చాలా అరుదుగా మాత్రమే గవర్నర్లు బిల్లుల పరిశీలనకు నెల రోజులకు మించి సమయాన్ని తీసుకుంటారని అన్నారు. ఇందుకు సంబంధించిన గణాంకాలను సుప్రీం ముందుంచే ప్రయత్నం చేశారు. 90



శాతం బిల్లులను నెలలోపే గవర్నర్‌లు క్లియర్ చేస్తారని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తెలిపిన వివరాల ప్రకారం, 1970-2025 మధ్య కేవలం 20 బిల్లులనే గవర్నర్లు రిజర్వ్‌లో పెట్టారు. అయితే, చీఫ్ జస్టిస్ మాత్రం ఈ వాదనలతో పూర్తిగా ఏకీభవిం చలేదు. 'ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకోలేము. రాష్ట్రాల కోణంలో ఇది సబబు కాదు. వాళ్ల గణాంకాలను కూడా మేము పరిగణనలోకి తీసుకోలేదు. మీరు కూడా గతంలో వారి గణాం కాలపై అభ్యంతరం చెప్పారు. కాబట్టి, ఇప్పుడు ఈ విషయాల్లోకి వెళ్లదలుచుకోలేదు' అని అన్నారు.బంగ్లాదేశ్‌లో గత ఏడాది విద్యా ర్థుల ఆధ్వర్యంలో జరిగిన నిరసనల్లో పలు హింసా త్మక ఘట నలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా నేపాల్‌లో కూడా అక్కడి యువత పాలకవర్గంపై కదం తొక్కుతోంది. ఈ పరిణామాలను భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తోంది.

# తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా సుశీలా కర్కి పేరును ప్రతిపాదించిన జెన్-జెడ్

**కాఠ్మాండు :** నేపాల్‌లో జనరేషన్ జెడ్ విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమాన్ని ఉసిగొల్పుతున్న ఆ జెన్ జెడ్ గ్రూపుకు చెందిన నేతలు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌ను ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి(%ూబంప్షఱశ్రీఝ ఖుతీఎఱ%) పేరును ప్రకటించారు. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఆమెకు పగ్గాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జనరేషన్ జెడ్ తాజాగా ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.సోషల్ మీడియా బ్యాన్‌ను వ్యతిరేకిస్తూ జెన్ జెడ్ భారీ ఉద్యమాన్ని చేపట్టింది. జెన్ జెడ్‌లో 13 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉన్న యువత పాల్గొన్నది. అయితే తాము చేపట్టిన ఉద్యమాన్ని కొందరు అవకాశవాదులు తప్పుదారి



పట్టించినట్లు జెన్ జెడ్ ఆరోపిస్తున్నది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన తర్వాత పరిస్థితులు మరీ అదుపు తప్పాయి. రాష్ట్రపతి కార్యాలయాన్ని, పార్లమెంట్ బిల్డింగ్‌ను, సుప్రీంకోర్టు బిల్డింగ్‌ను నిరసనకారులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం నేపాల్ ఆర్మీ దేశాన్ని ఆధీనంలోకి తీసుకున్నది. బుధవారం రోజున నిరసనకారులతో చర్చలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ఆన్‌లైన్ వర్చువల్ మీటింగ్‌లో సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు. ఆ సమయంలో కర్కి పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆర్మీతో పాటు తాత్కాలిక ప్రభుత్వాధికా సుశీలా చర్చల్లో పాల్గొనాలని జెన్ జెడ్ అభిప్రాయపడింది.

# పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో గమనిస్తున్నారా?
# భారత రాజ్యాంగాన్ని కీర్తించిన సీజేఐ గవాయ్

**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగంపై ప్రశంసలు కురిపించారు సీజేఐ బీఆర్ గవాయ్. నేపాల్‌లో జరుగుతున్న విధ్వంసాన్ని ఆయన ఎత్తిచూపారు. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి క్లియరెన్స్ ఇచ్చే అంశంలో దాఖలైన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు జరుగుతున్న సమయంలో సీజే గవాయ్ కొన్ని వ్యాక్యలు చేశారు. మన దేశ రాజ్యాంగం పట్ల గర్వంగా ఉందన్నారు. పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో గమనిస్తున్నారా, నేపాల్‌లో ఏం జరిగిందో చూస్తున్నాము కదా అని ఆయన ఓ సందర్భంలో అన్నారు. సీజేఐ గవాయ్ చేసిన వ్యాఖ్యలను జస్టిస్ విక్రమ్ నాథ్ సమర్థించారు. బంగ్లాదేశ్‌లో కూడా ఉద్రిక్త పరిస్థితుల్ని చూసినట్లు చెప్పారు.ఈ కేసులో రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. 1970 నుంచి ఇప్పటి వరకు కేవలం 20 బిల్లులు మాత్రమే గవర్నర్ల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 17 వేల బిల్లులు పాసైనట్లు ఆయన చెప్పారు. ఆ



సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిబల్ మధ్య పరస్పర వాదనలు జరిగాయి. బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెడుతున్నారని చేసిన ఆరోపణలను మెహతా కొట్టిపారేశారు. అవన్నీ అబద్దాలు అని ఆయన అన్నారు.గవర్నర్లు రాజ్యాంగ వ్యతిరేక సూచనలను ఫాలోకావడం సరికాదు అని తుషార్ అన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు బిల్లులను అడ్డుకునే శక్తి గవర్నర్లకు ఉన్నట్లు మెహతా తెలిపారు. గవర్నర్లు ప్రభుత్వానికి సేవకులు కాదు అని, కానీ వ్యక్తిగతంగా రాజ్యాంగ ఆఫీసును నడిపిస్తారని మెహతా అన్నారు.ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నది విషయం కాదు అని, నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచారా లేదా అన్నది కీలక అంశం అవుతుందని వాదనల సమయంలో జస్టిస్ జే సూర్యకాంత్ అన్నారు. ఉభయ సభలు పాస్ చేసిన బిల్లులను ఎలా గవర్నర్లు నొక్కిపెడుతారని జస్టిస్ నర్సింహా ప్రశ్నించారు.

# రాజ్ థాకరేని కలిసిన ఉద్ధవ్ థాకరే పొత్తులపై అన్నదమ్ముల చర్చలు.

**మహారాష్ట్ర :**శివసేన ఉద్ధవ్ పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరే బుధవారం తన సోదరుడు, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాకరేను కలిశారు. రెండు పార్టీల మధ్య పొత్తులపై చర్చల మధ్య దాదర్ ప్రాంతంలోని రాజ్ థాకరే నివాసం 'శివ్‌తీర్థ్'లో సమావేశమయ్యారు. గత పక్షం రోజుల్లో థాకరే బ్రదర్స్ భేటీ కావడం ఇది రెండోసారి. ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు ఒకే వేదికపై కనిపించారు. మరాఠీ మెజారిటీగా ఉన్న మహారాష్ట్రలో పాఠశాలల్లో పిల్లలందరికీ హిందీని విధిగా బోధించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ప్రభుత్వం ఆదేశాలు వివాదాస్పదం కావడంతో ఆ తర్వాత.. ఫడ్నవీస్ సర్కారు ఆ దేశాలను వెనక్కి తీసుకుంది. ఇదిలా ఉండగా.. 2005లో రాజ్ థాకరే శివసేన పార్టీని వీడారు. పార్టీ వీడడానికి ఉద్ధవ్ కారణమని విమర్శించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలు ఘోర పరాజయం పాలయ్యాయి. దాంతో ఇద్దరు సోదరులు మళ్లీ కలిసిపోయారు. త్వరలో బృహన్ ముంబయి మున్సిపల్



కార్పొరేషన్‌తో సహా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూటమిగా పోటీ చేయాలని రెండు పార్టీలు భావిస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు ప్రకటన చేయలేదు. అదే జరిగితే రెండు పార్టీలకు బీజేపీ ప్రధాన ప్రత్యర్థిగా మారనున్నది. కూటమి చర్చల మధ్య గత నెలలో జరిగిన బెస్ట్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో శివసేన , ఎంఎన్ఎస్ ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ రెండు పార్టీల మద్దతు ఉన్న ప్యానెల్ మొత్తం 21 స్థానాలను కోల్పోయింది.శివసేన ) చీఫ్, ఎంఎన్ఎస్ చీఫ్ మధ్య ఇటీవల జరిగిన సమావేశంపై.. బీజేపీ ముంబయి యూనిట్ చీఫ్, ఎంఎల్ఏ అమీత్ సతం మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల మధ్య కుటుంబ సమావేశాల కంటే ప్రజల దృష్టి అభివృద్ధి సమస్యలపైనే ఉందని ఉన్నారు. ఎవరు ఎవరిని కలుస్తున్నారు.. వారి కుటుంబ సంబంధాలు ఏంటనేది ముఖ్యం కాదన్నారు. కానీ, వర్లి, పరిసర ప్రాంతాల్లో అటల్ సేతు, కోస్టల్ రోడ్, బీడీడీ చావల్స్‌ను ఎవరు అభివృద్ధి చేశారు.. ముంబయి అంతటా భారీ సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ఎవరు ఏర్పాటు చేశారు అనేదే ముఖ్యమన్నారు. ఇవే ప్రధాన సమస్యలని.. ముంబైకర్లు దీని ఆధారంగా ఓటు వేస్తారని అమీత్ పేర్కొన్నారు.

# రగులుతున్న హిమాలయ దేశం
# నేపాల్ సరిహద్దుల్లో భారత్ హై అలర్ట్

**నేపాల్ :**జన్ జడ్ నిరసనలతో హిమాలయ దేశం నేపాల్ రగిలిపోతోంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై ప్రజాగ్రహం కట్టలుత ెంచుకుంది. సామాజిక మాధ్యమాలపై నిషేధం, అవినీతికి వ్యతిరేకంగా జన్-జడ్ నిరసనకారులు రెండు రోజులుగా దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రంగంలోకి దిగిన సైన్యం.. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో నేపాల్‌లో చెలరేగుతున్న జన్-జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది.నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్,



ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమతిం చడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలోని పానిటాంకి సరిహద్దు పట్టణంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిచిపోయింది. దీంతో వస్తువులు సరఫరా చేసే ట్రక్కులు బార్డర్ వద్ద చిక్కుకుపోయాయి.

# తేల్చేశారు టీవీకేతో బీజేపీ పొత్తుకు నో ఛాన్స్

**చెన్నై:** సినీ నటుడు విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)తో తమ పార్టీ పొత్తు పెట్టుకునే అవకాశాలే లేవని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై స్పష్టం చేశారు. పార్టీపరంగా రెండు మహానాడులు నిర్వహించి జనసమీకరణ చేసినంత మాత్రాన ఆ జనం టీవీకేకు ఓట్లు వేస్తారనే గ్యారెంటీ లేదని, జనాన్ని చూసి విజయ్ మోసపోకూడదన్నారు. ఓ ఆంగ్ల టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో



సిద్ధాంతపరంగా బీజేపీ తమ పార్టీకి బద్ధ శత్రువు అని స్పష్టంగా విజయ్ ప్రకటించిన తర్వాత తామెలా ఆ పార్టీతో పొత్తుపెట్టుకోగలమని ఆయన ప్రశ్నించారు.ప్రస్తుతం డీఎంకే ప్రభుత్వానికి చరమగీతం పాడటమే ఎన్డీయే ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే అసెంబ్లీ ఎన్నికల్లోగా బలమైన కూటమిని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ టీవీకేతో బీజేపీ పొత్తుపెట్టుకునే అవకాశాలు లేనేలేవని అన్నామలై స్పష్టం చేశారు.అన్నాడీఎంకేలో సమస్యలకు డీఎంకే కారణం..రాష్ట్రంలో అన్నాడీఎంకేలో జరుగుతున్న అన్ని సంఘటనలకు డీఎంకే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అన్నారు. అన్నాడీఎంకే సీనియర్ నేత సెంగోటయ్యన్ ఆ పార్టీ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక డీఎంకే ప్రమేయం ఉందన్నారు. ఈ నెల 11న ఢిల్లీ వెళ్లి పార్టీ జాతీయ నాయకులను కలుసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరుపుతానని చెప్పారు.

# ఆజమ్‌ఖాన్‌కు బెయిల్ ఇచ్చిన హైకోర్టు కానీ, జైలులోనే ఎస్పీ నేత

**రాంపూర్:** సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజమ్ ఖాన్‌కు బెయిల్ మంజూరీ చేసింది అలహాబాద్ హైకోర్టు. రాంపూర్‌లోని దుంగార్పూర్ కాలనీవాసులను బలవం తంగా తరలించిన కేసులో ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నారు. జస్టిస్ సమీర్ జైన్ ఆయనకు బెయిల్ అప్రూవ్ చేశారు. రాంపూర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు.. ఆ కేసులో ఆజమ్‌ఖాన్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఆజమ్‌ఖాన్‌తో పాటు కాంట్రాక్టర్ బర్కత్ అలీ



దాఖలు చేసిన పిటీషన్లపై హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో కాంట్రాక్టర్ బర్కత్ అలీ ఏడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది మే 30వ తేదీన ఆజమ్‌ఖాన్‌కు శిక్ష ఖరారైంది. ఎంపీ,ఎమ్మెల్యే కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన హైకోర్టుకు వెళ్లారు.2019 ఆగస్టులో అబ్రార్ అనే వ్యక్తి ఆజమ్‌ఖాన్‌పై కేసు పెట్టారు. రాంపూర్‌లోని గంజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. 2016 డిసెంబర్‌లో జరిగిన ఇండ్ల కూల్చివేత ఘటన సమయంలో తనపై ఆజమ్‌తో పాటు పోలీసు ఆఫీసర్ అలీ హసన్ ఖాన్, బర్కత్ అలీ దాడికి పాల్పడినట్లు అబ్రార్ ఆరోపించారు. దీంతో పాటు దుంగార్పూర్ కాలనీ వాసులు ఆజమ్‌ఖాన్‌పై 12 వేర్వేరు కేసుల్ని నమోదు చేశారు. ఆజమ్‌ఖాన్‌కు బెయిల్ మంజూరీ చేసినా.. ఆయన ఇప్పట్లో జైలు నుంచి బయటకు రావడం కష్టమే. ఎందుకంటే ఇదే ఘటనకు చెందిన మరికొన్ని కేసుల్లో ఆయన బెయిల్ పెండింగ్‌లో ఉన్నది.

# ఇద్దరు మహిళలను హత్య చేసిన వ్యక్తి

**రాంచీ:** ఒక వ్యక్తి ఇద్దరు మహిళలను హత్య చేశాడు. వారి మృతదేహాలను ఒక చోట పాతిపెట్టాడు. మహిళల మిస్సింగ్ పై దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ కస్టడీలో అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జారండ్‌లోని గిర్డిహ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శ్రీకాంత్ చౌదరి అనే వ్యక్తికి 25 ఏళ్ల సోని దేవితో చాలా కాలంగా సంబంధం ఉన్నది. అటవీ




ప్రాంతంలో ఆమెను రహస్యంగా కలిసేవాడు. అయితే ఆమెకు మరి కొందరితో సంబంధం ఉన్నట్లు అతడు అనుమానించాడు.కాగా, సెప్టెంబర్ 8న 32 ఏళ్ల రింకు దేవితో కలిసి సోని దేవి ఆకులు సేకరించేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లింది. అక్కడ మాటువేసిన శ్రీకాంత్ గొంతునొక్కి సోని దేవిని హత్య చేశాడు. సాక్ష్యం లేకుండా చేసేందుకు ఆమె వెంట ఉన్న రింకు దేవిని కూడా చంపాడు. అటవీ ప్రాంతంలో గొయ్యి తవ్వి మృతదేహాలను పాతిపెట్టాడు.మరోవైపు ఇద్దరు మహిళల అదృశ్యంపై వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొబైల్ ట్రాకింగ్ ఆధారంగా శ్రీకాంత్‌ను నిందితుడిగా గుర్తించారు. మంగళవారం అతడ్ని అరెస్ట్ చేసి ప్రశ్నించగా నిజాన్ని ఒప్పుకున్నాడు. అలాగే మహిళల మృతదేహాలను పాతిపెట్టిన ప్రదేశాన్ని పోలీసులకు చూపించాడు. దీంతో మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, ఇద్దరు మహిళల హత్యలపై గ్రామస్తులు ఆగ్రహంతో రగిలిపోయారు. గవాన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. నిందితుడైన శ్రీకాంత్‌ను తమకు అప్పగించాలని, అతడ్ని చంపి న్యాయం చేస్తామని డిమాండ్ చేశారు. అయితే గవాన్ పోలీస్ స్టేషన్‌లోని కాన్ఫరెన్స్ రూమ్‌లో ఉన్న శ్రీకాంత్ ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు అతడ్ని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

# అనుమానిత ఐసిస్ ఉగ్రవాది అరెస్ట్



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం హై అలర్ట్‌లో ఉంది. ఈ నేపథ్యంలో జార?ండ్ రాంచీ నగరంలోని ఇస్లాంనగర్ ప్రాంతంలో అనుమానిత ఐసిస్ ఉగ్రవాది అజార్ డానిష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జార?ండ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) రాంచీ పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా అజార్ డానిష్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి కొన్ని డిజిటల్ పరికరాలు, పాస్‌పోర్టులు, ఐడియాలజీకి సంబంధించిన డేటా వంటి ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.అజార్ డానిష్‌పై ఢిల్లీలో గతంలో ఒక కేసు నమోదు కావడంతో, అతడిని అరెస్టు చేయడానికి ఢిల్లీ స్పెషల్ సెల్ ప్రత్యేకంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టింది. అజార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఐసిస్ నెట్‌వర్క్ దేశంలో ఇంకా ఏ స్థాయిలో విస్తరించిందన్న దానిపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా




రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

## ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మఠాష్

## చాకలి ఐలమ్మకు వేముల నివాళి

**నిజామాబాద్,సెప్టెంబర్10:** సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమిందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్‌ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్‌ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన




సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీము బారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

## ● ఆక్రమణదారుల్లో గుబులు



**హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది.

# మరో బంగ్లాదేశ్‌గా నేపాల్



నేపాల్ మరో బంగ్లాదేశ్‌గా మారుతుందా సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో ప్రభుత్వం దిగివచ్చి నిషేధాన్ని ఎత్తివేసినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ నిరసనలు కేవలం సోషల్ మీడియాపై జెన్ జెడ్ యువత చేస్తున్న ఆందోళన మాత్రమే కాదని ప్రభుత్వవర్గాల్లోని అవినీతికి ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత కూడా కారణమని చెబుతున్నారు.తాజాగా మంగళవారం ఉదయం కూడా నేపాల్ రాజధాని ఖాట్మండులో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖాట్మండులో అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు, నాయకుల నివాసాలకు నిప్పుపెట్టారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ప్రధాని కెపి శర్మ ఓలీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.నేతలంతా రాజీనామాలు చేయాల్సిందేనని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు అరడజను మంది మంత్రులు రాజీనామా చేశారు. ప్రధాని కెపి శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హెూం మంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్, నీటిసరఫరా మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా రాజీనామా ప్రకటించారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ ఆంక్షలున్నా సరే ముందుకుసాగి రాజీనామా చేసిన వాళ్లతోపాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తున్నారు. అధికారిక నివాసాలనుంచి మంత్రులను హెలికాప్టర్ ద్వారా మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నివాసంనుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ప్రధాని ఓలి అడిగినట్టు, అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్టు తెలుస్తోంది. ఓలీ రాజీనామా చేస్తే మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతుందని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.ఈ నేపథ్యం లోనే తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పిన ప్రకారం రాజీనామా చేసినట్టు అక్కడి మీడియా కథనాలు వస్తున్నాయి. నేపాల్‌లో 26 సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తూ యువత నేపాల్ జెన్ జెడ్ ఉద్యమాన్ని చేపట్టడం ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఇంత తీవ్రంగా ఉద్యమం సాగడానికి 36 ఏళ్ల సుదన్ గురుంగ్ నాయకత్వమే ప్రధాన కారణం. 2015లో నేపాల్‌లో భారీ భూకంపం వచ్చిన తరువాత 'హమి నేపాల్' అనే సంస్థను సుదన్ గురంగ్ స్థాపించాడు. అప్పటి విపత్తులో సుదన్ తన బిడ్డను కూడా కోల్పోయారు. ఈ సంఘటనతో ఆయన తన జీవితాన్ని ఎన్‌జిఒ వైపు మలుచుకున్నారు. భూకంపం తరువాత సహాయ, పౌరసేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. గతంలో బిపి కొయిరాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పారదర్శకత కోరుతూ ఘోప క్యాంప్ పేరిట సుదన్ ఆందోళనలు సాగించారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల నిషేధంతో ప్రారంభమైన ఉద్యమాన్ని సరైన దిశలో నడిపించే నాయకత్వం ఆయనదే. 19972012 మధ్య పుట్టిన యువత (జనరేషన్ జెడ్) మొబైల్ ఫోన్లు వినియోగంలో ఎలాంటి ఆంక్షలు కానీ, అడ్డంకులు కానీ ఎదుర్కోలేదు. చదువుల దగ్గరి నుంచి సంపాదనకైనా, సంభాషించుకోవడానికైనా సోషల్ మీడియాపైనే ఆధారపడడం పరిపాటి అయింది. నిజ జీవితంతో మమేకమైన సోషల్ మీడియాపై నిషేధం విధించేసరికి యువత ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. టిక్‌టాక్, వైబర్ మినహా అన్ని ప్రధాన సోషల్ మీడియా సైట్లనూ నిషేధించడంతో తట్టుకోలేకపోయారు. ఈ నెల 4న ప్రభుత్వం నిషేధం విధించడంతో దానికి వ్యతిరేకంగా టిక్‌టాక్‌లో చర్చ మొదలైంది. ఈ చర్చ కెపి శర్మ ఓలీ ప్రభుత్వ అవినీతివైపు మళ్లింది. ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, బంధుప్రీతి ఎక్కువైందని, నేతల కొడుకులు, కూతుళ్లు రాజ్యమేలుతున్నారంటూ ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ పరిణామాల ఫలితంగా యువత ఆందోళన బాటపట్టారు. నిషేధించాల్సింది అవినీతిని కానీ, సోషల్ మీడియాను కాదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు సాగించారు.అవినీతిపై కదం తొక్కి యువత మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్షంగా దాడులకు పాల్పడుతున్నారు.

# బీసీసీఐకి ఉత్తరాఖండ్ హైకోర్టు నోటీసులు



ఉత్తరాఖండ్ హైకోర్టు బీసీసీఐకి మంగళవారం నోటీసులిచ్చింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ. 12 కోట్లను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ దుర్వినియోగం చేసిందనే ఆరోపణలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన హైకోర్టు బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా ఆటగాళ్లకు అరటిపండ్ల కోసం రూ. 35 లక్షలకు ఖర్చు చేశారని పిటిషనర్ ఆరోపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ అకౌంట్స్‌పై దర్యాప్తు కోరుతూ డెహ్రాదున్‌కు చెందిన సంజయ్ రావత్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఆడిట్ రిపోర్ట్‌ను హైలైట్ చేస్తూ, అందులో ఖర్చులు చూసి షాక్‌కు గురైనట్లు పేర్కొన్నారు. కేవలం ప్లేయర్లకు అరటిపండ్లు అందించేందుకే రూ. 35 లక్షలు ఖర్చైనట్లు ఆడిట్ రిపోర్ట్‌లో ఉన్నట్లు తెలిపారు. అందుకే ఆ రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆడిట్ రిపోర్ట్‌పై దర్యాప్తు చేపట్టాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. క్రికెట్ డెవలప్‌మెంట్ కోసం కేటాయించిన ఆ నిధులను, కొందరు వ్యక్తిగత బెనిఫిట్ కోసం దుర్వినియోగం చేశారని అన్నారు. ఆహార ఖర్చుల ముసుగులో అసోసియేషన్ కోట్లు స్వాహా చేసిందని, రాష్ట్ర ఆటగాళ్లకు తగిన సౌకర్యాలు ఎప్పుడూ కల్పించలేదని పిటిషనర్లు ఆరోపించారు. కాగా, సింగిల్ బెంచ్ జస్టిస్ మనోజ్ తివారి ఈ పిటిషన్లపై వాదనలు విన్నారు. ఇక ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. రాష్ట్ర క్రికెట్ బోర్డు నిర్వహించే టోర్నమెంట్‌లకు కూడా బోర్డు భారీగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా, రూ. 6.4 కోట్లు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఫీజులు, రూ. 26.3 కోట్లు టోర్నమెంట్ల నిర్వహణ, ట్రైయల్ మ్యాచ్‌లు ఇతరత్రా అవసరాలకు ఖర్చు అయ్యింది. అయితే గతేడాది ఈ ఖర్చు రూ. 22.30 కోట్లే ఉంది. కాగా, ఇదే నెల 5న బోర్డుకు సంబంధించి మరో పిటిషన్ హైకోర్టుకు ముందుకు వచ్చింది. 2025 సీజన్‌కు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రీమియర్ లీగ్‌లో టెండర్ల వ్యవహారంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ సరైన విధానంలో జరగడం లేదని, కావాలని ఒకే కంపెనీకి టెండర్లు దక్కేలా చేస్తున్నారని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు దీనిపై తమ సమాధానం తెలపాలని జస్టిస్ నరేందర్, జస్టిస్ సుభాష్ బెంచ్ బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ బోర్డు అధికారులకు నోటీసులు పంపించింది. అలాగే 2019లోనే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్‌కు బీసీసీఐ గుర్తింపు లభించిందని, అప్పట్నుంచి రాష్ట్ర బోర్డుకు జాతీయ క్రికెట్ అసోసియేషన్ నుంచి రూ. 22 కోట్లకు పైగా నిధులు వచ్చాయని ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఆ నిధులను కొందరు అధికారులు తమ స్వార్థం కోసం పక్కదారి పట్టించారని ఆరోపించారు. అంతేకాకుండా అధికారులు అసోసియేషన్‌లో ఎలాంటి అభివృద్ధి చేయరని, ప్లేయర్లకు సరైన సౌకర్యాలు కల్పించరని అన్నారు. అందుకు బదులుగా ప్లేయర్లకు కేవలం నీళ్లు, అరటిపండ్లనే ఇస్తారని తెలిపారు.

# అహ్మదాబాద్‌లో ఫైనల్

## టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!

## ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు

భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు.. భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్, ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు క్వాలిఫై అవుతాయి. సూపర్-8 రౌండ్‌లో టాప్-4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.



# ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ సిక్సర్ల వర్షం!

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ నెట్ సెషన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. గంటపాటు సాగిన ప్రాక్టీస్‌లో 25 - 30 సిక్సర్లు బాదినట్లు సమాచారం. యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడాలనే సంకేతాలను టీమిండియా పంపింది. సూర్యకుమార్ యాదవ్ కూడా తమ వ్యూహాన్ని స్పష్టం చేశాడు. ఈరోజు రాత్రి భారత్, యూఏఈ తలపడనున్నాయి. తుది జట్టులో ఆల్‌రౌండర్లకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలుస్తోంది.ఆసియా కప్ 2025 ఆరంభ మ్యాచ్‌కు ముందే టీమిండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన దూకుడు ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆప్షనల్ నెట్ సెషన్‌లో అభిషేక్ ఒక్క గంటపాటు సాగిన బ్యాటింగ్‌లో 25 నుంచి 30 సిక్సర్లు బాదాడు. బౌండరీ బయటకు టార్గెట్‌గా పెట్టుకుని నెట్ ప్రాక్టీస్‌ను పూర్తిగా రేంజ్ హిట్టింగ్ ఎగ్జిబిషన్‌లా మార్చేశాడు.ఈ ప్రాక్టీస్ సెషన్‌లో సీనియర్లలో కొందరు విశ్రాంతి తీసుకున్నా, యాభై సిక్సర్లతో స్పాట్‌లైట్ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు అభిషేక్. యూఏఈపై తొలి మ్యాచ్‌కు ముందు టీమిండియా లక్ష్యమేంటో అభిషేక్ నెట్ సెషన్‌తో చెప్పేసింది. స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తన దూకుడు యత్నాలపై స్పష్టతనిచ్చాడు. అందుకోసమే అభిషేక్ శర్మ ప్రాక్టీస్ సెషన్‌లో జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు."అగ్రెషన్ లేకుండా ఈ ఆట ఆడటం అసంభవం. మేము మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు ఎప్పుడూ అగ్రెషన్‌తోనే ఉంటాం. నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ రోజు రాత్రి దుబాయ్ వేదికగా భారత్ - యూఏఈ మధ్య మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే టీమిండియా తన వ్యూహం చెప్పేసింది. కేవలం హిట్టింగే టార్గెట్‌గా భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. అందుకోసమే ప్లేయింగ్ 11లో కూడా ఆల్‌రౌండర్లకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించనున్నారు. ఎనిమిదో స్థానం వరకూ బ్యాటింగ్ ఆడించాలి అని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చూస్తున్నాడు. అభిషేక్ శర్మతో పాటు ఓపెనింగ్ దిగేది ఎవరు అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారనుంది. సంజూ శాంసన్‌కు అవకాశం ఇస్తారా లేక శుభమన్ గిల్‌ను పంపిస్తారా అనే దానిపై క్లారిటీ లేదు. ఎనిమిదో స్థానం వరకూ ఆడాలంటే జితేశ్ శర్మని జట్టులో తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తానికి భారత్ ప్లేయింగ్ 11లో ఎవరు ఉంటారనే దాని కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.టీమిండియా జట్టు అంచనా అభిషేక్ శర్మ, శుభమన్ గిల్ , తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ / సంజూ శాంసన్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్.






# ఆసియా కప్‌లో ఆఫ్ఘానిస్థాన్ బోణీ

ఆసియా కప్ లో ఆఫ్ఘానిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్-బిలో తొలి విజయాన్ని ఆఫ్గాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది.టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్గాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్గాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్గాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్గాన్ కు అప్పగించింది.బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్గాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది.



# పృథ్వీ షాకు కోర్టు జరిమానా





టీమిండియా క్రికెటర్ పృథ్వీ షాకు ముంబై కోర్టు షాకిచ్చింది. ముంబైలోని డిండోషి సెషన్స్ కోర్టు క్రికెటర్‌కు రూ. 100 జరిమానా విధించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించని కారణంగా, బదులు ఇవ్వకపోవడంతో కోర్టు చర్యలు చేపట్టింది. కోర్టు గతంలో పృథ్వీ షాకు కౌంటర్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ అతని నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఫిబ్రవరి 2023న పృథ్వీ షా, సప్నా గిల్ మధ్య వివాదం జరిగింది. ముంబైలోని అంధేరి ప్రాంతంలోని ఒక పబ్లో పృథ్వీ షా, సప్నా గిల్ గొడవ పడ్డారు. సప్నా గిల్ తన స్నేహితురాలు పృథ్వీ షాతో సెల్ఫీ కోరిందని, క్రికెటర్ దానిని తిరస్కరించడంతో పాటు ఫోన్ లాక్కుని విసిరేశాడని ఆమె ఆరోపించారు. ఆ తర్వాత సప్నా గిల్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా క్రికెటర్ షా, అతని స్నేహితులు తనపై దాడికి యత్నించారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీవ్రమైన ఆరోపణలు చేయడం కలకలం రేపింది. ఘటన తర్వాత తాను పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించారని సప్నా గిల్ ఆరోపించింది. ఆ తర్వాత ఆమె అంధేరిలోని మెజిస్ట్రేట్ కోర్టులో దీనిపై పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం జరిగిందని ఏప్రిల్ 2024లో మెజిస్ట్రేట్ కోర్టు భావించింది, కాని ఆరోపణలు తీవ్రమైనవి, కాబట్టి విచారణ అవసరమని అభిప్రాయపడింది. సిఆర్పిసి సెక్షన్ 202 కింద విచారణ జరిపి నివేదిక సమర్పించాలని శాంతాక్రూజ్ పోలీసులనుట్ కోర్టు ఆదేశించింది. తనకు వ్యతిరేకంగా నమోదైన పిటిషన్‌కు పృథ్వీ షా బదులివ్వకపోవడాన్ని సెషన్స్ కోర్టు తీవ్రంగా పరిగణించి, క్రికెటర్‌కు జరిమానా విధించింది. మరోవైపు దర్యాప్తు నివేదిక ఈ కేసులో మరింత కీలకం కానుంది. బాధితురాలిగా చెప్పుకుంటున్న సప్నా గిల్ తరపున వాదిస్తున్న లాయర్ అలీ కాషిఫ్ ఖాన్ దేశ్ముఖ్ మాట్లాడుతూ.. ముంబైలోని డిండోషి సెషన్స్ కోర్టు భారత క్రికెటర్ పృథ్వీ షాకు రూ. 100 జరిమానా విధించింది. ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ ఫైల్ చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్లో పదేపదే తన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నందుకు షా మీద కోర్టు చర్యలు తీసుకుంది. సప్నా గిల్ ఫిబ్రవరి 2023లో ముంబైలోని అంధేరిలో ఉన్న ఒక పబ్లో పృథ్వీ షా, అతడి స్నేహితులు తనను కొట్టారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేసింది. విచారణ చేపట్టిన కోర్టు క్రికెటర్ వివరణ కోరుతూ షాకు చాలాసార్లు సమన్లు పంపించింది. కానీ సప్నా గిల్ చేసిన ఆరోపణలపై కోర్టు ఇచ్చిన సమన్లకు పృథ్వీ షా స్పందించలేదు. కోర్టు మరోసారి గడువు ఇచ్చిందని, త్వరలోనే తన క్లయింట్ కు న్యాయం జరుగుతుందని దేశ్ముఖ్ అన్నారు.

# తండ్రి అయిన వరుణ్ తేజ్...

## మగ బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య..





మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, ఆయన సతీమణి, నటి లావణ్య త్రిపాఠి తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే మెగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. విషయం తెలిసిన వెంటనే మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' షూటింగ్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వరుణ్ తేజ్, లావణ్యలను కలిసి తన అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. కుటుంబంలోకి కొత్త సభ్యుడి రాక పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వరుణ్, లావణ్యల ప్రేమ వివాహం గతేడాది జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు తమ కుటుంబంలోకి చిన్నారి అడుగుపెట్టడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ శుభవార్తతో కొణిదెల కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నిర్మాతగా శర్వానంద్ కొత్త ఇన్నింగ్స్..

## 'ఓమీ' ప్రొడక్షన్ హౌస్ ప్రారంభం!

టాలీవుడ్‌లో ఫ్యామిలీ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శర్వానంద్ ఇప్పుడు నిర్మాతగా సరికొత్త ప్రయాణాన్ని ఆరంభించారు. ఆయన 'ఓమీ' పేరుతో ఒక నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శర్వానంద్ తన భవిష్యత్ ప్రణాళికలను మీడియాకు వివరించారు. 'ఓమీ' అనేది కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, భవిష్యత్ తరాల కోసం ఒక దార్శనికతతో దీనిని ప్రారంభిస్తున్నట్లు శర్వానంద్ తెలిపారు. నిబద్ధత, మంచి సంకల్పం, బాధ్యతలతో కూడిన ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా సృజనాత్మకత, ఐక్యత, సుస్థిరత వంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ 100 శాతం సహజమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు వెండితెరపై చెప్పని కథలను తన నిర్మాణ సంస్థ ద్వారా చెప్పేందుకు ప్రయత్నిస్తానని శర్వానంద్ పేర్కొన్నారు. నటీనటులు, సృజనాత్మక నిపుణులను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేదికగా 'ఓమీ' నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. కేవలం సినిమాలు నిర్మించడమే కాకుండా, ఆరోగ్యం, ప్రకృతితో మమేకమయ్యే జీవనశైలిని ప్రోత్సహించడం కూడా తమ సంస్థ ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ కొత్త పయనంతో చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసేందుకు శర్వానంద్ సిద్ధమయ్యారు.




# పొట్టి డ్రెస్సులో అనన్య లుక్..

## గ్లామర్‌కి కొత్త డెఫినిషన్



టాలీవుడ్‌లో తన సింపుల్ అండ్ న్యాచురల్ యాక్టింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల, ఇప్పుడు సోషల్ మీడియాలో తన ఫ్యాషన్ స్టైల్‌తోనూ కుర్రాళ్ళ దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు దీనికి నిదర్శనం. మెటాలిక్ సిల్వర్ డ్రెస్‌లో స్పార్క్‌లా మెరిసిపోయిన అనన్య, పవర్ మోడ్‌లో ఉన్నట్లు చెప్పుకుంటూ ఈ ఫోటోషూట్‌ను పంచుకుంది. క్యాజువల్ గానే కాకుండా స్టైలిష్ గా కనిపించే ఈ లుక్‌లో ఆమె కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపించింది. రెడ్ లగ్జరీ కార్‌తో చేసిన ఫొటోషూట్, గ్లామర్‌ని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. డ్రెస్ కాంబినేషన్, మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి అనన్య వ్యక్తిత్వాన్ని హైలైట్ చేశాయి. ఈ లుక్‌ను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో మంచి రియాక్షన్స్ ఇస్తూ, "గ్లామరస్, క్లాసీ" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అనన్య నాగళ్ల కెరీర్ విషయానికి వస్తే, ఆమె "మల్లేశం" సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి నటనలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత "వకీల్ సాబ్"లో పవన్ కళ్యాణ్ పక్కన కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణమైన పాత్రలనుంచి సీరియస్ రోల్స్ వరకు చేస్తూ తనలోని వైవిధ్యాన్ని చూపించడంలో ఆమె విజయవంతమైంది. ఇక ఇటీవల అనన్య కొన్ని వెబ్ ప్రాజెక్టులు, సినిమాలతో బిజీగా గడుపుతోంది. తనకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని కూడా సొంతం చేసుకుంది. యాక్టింగ్ మాత్రమే కాకుండా, ఫ్యాషన్ ఫీల్డ్‌లోనూ తనదైన గుర్తింపును తెచ్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అందుకే తరచూ ఇలాంటి కొత్త లుక్స్‌తో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది.



# నయనతారకు నోటీసులు పంపిన మద్రాస్ హైకోర్టు



ప్రముఖ సినీ నటి, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు పొందిన నయనతార న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీ తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ డాక్యుమెంటరీలో తమ సినిమాలకు చెందిన క్లిప్పులను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఇద్దరు నిర్మాతలు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ఈ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పులను, 'నాన్ రౌడీ ధాన్' చిత్రానికి చెందిన తెర వెనుక ఫుటేజీని తమ అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఆయా చిత్రాల నిర్మాతలు ఆరోపిస్తున్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు. దీంతో 'చంద్రముఖి' నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, 'నాన్ రౌడీ ధాన్' నిర్మాత అయిన నటుడు ధనుష్‌కు చెందిన నిర్మాణ సంస్థ కలిసి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలోగా తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలతో ఈ వ్యవహారం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై నయనతార, నెట్‌ఫ్లిక్స్ ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.



### ఓజీ స్పెషల్

# 33 అవతార్‌లో పవన్ కళ్యాణ్..!

విడుదలకు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో థియేటర్ల వద్ద హడావిడి మొదలు అయింది. ఈ సినిమా విడుదల సందర్భంగా పవన్ ఫ్యాన్స్ భారీ కటౌట్స్ను ప్లాన్ చేస్తున్నారు. ప్రతి హీరో ఫ్యాన్స్, నిర్మాతలు కటౌట్స్‌ను ఏర్పాటు చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఓజీ సినిమా థియేటర్ వద్ద ఉండబోతున్న కటౌట్‌లు చాలా స్పెషల్ అంటూ పవన్ ఫ్యాన్స్ బల్ల గుద్ది మరీ బరాబర్ చెబుతున్నారు. కూకట్‌పల్లిలో భారీ కటౌట్‌ల ఏర్పాటు హైదరాబాద్ కూకట్‌పల్లి విశ్వనాథ్ థియేటర్ వద్ద ఏకంగా 33 కటౌట్‌లను పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేయబోతున్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు అన్ని సినిమాల్లో నటించలేదు. కానీ కొన్ని పొలిటికల్ కటౌట్‌లు, కొన్ని గెస్ట్ రోల్స్ పోషించిన కటౌట్‌లను ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటి వరకు పవన్ నటించిన ప్రతి సినిమా నుంచి ఒక కటౌట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. జనసేనానిగా ఒక కటౌట్, ఉప ముఖ్యమంత్రిగా ఒక కటౌట్ ఇలా మొత్తంగా పవన్ కళ్యాణ్‌కి సంబంధించిన 33 కటౌట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకోబోతున్నారు.

# 3డీ యానిమేషన్ మూవీ 'వాయుపుత్ర'..




ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 3డీ యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. కేవలం రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఆ సినిమా.. ఇప్పటి వరకు రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయ్యి.. ఇప్పుడు అనేక రికార్డులు కొల్లగొడుతోంది. అయితే కన్నడ సినీ ఇండస్ట్రీ నిర్మించిన ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో అదరగొడుతోంది. ఇప్పుడు టాలీవుడ్ లో కూడా యానిమేషన్ చిత్రాల సందడి మొదలైంది. ప్రముఖ సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 3డీ యానిమేషన్ వాయుపుత్ర సినిమా నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ మంత్ ను కూడా అనౌన్స్ చేసింది. %ూశ్రీంశీ =ఝ%్ర% - మెగా గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ తేజ్ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్న ఆ సినిమాను చందు మొండేటి తెరకెక్కిస్తున్నారు. డివోషనల్ జోనర్ లో కార్తికేయ మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన ఇప్పుడు వాయుపుత్ర మూవీ చేస్తుండడం విశేషం. 2026 దసరా సందర్భంగా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానుంది చిత్రం. అయితే వాయుపుత్ర అనౌన్స్మెంట్ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారి.. ఓ రేంజ్ లో అందరినీ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న పవర్ ఫుల్ పోస్టర్.. సినిమా ద్వారా మేకర్స్ అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి, ఆధ్యాత్మిక లోతును ఆడియన్స్ కు క్లియర్ గా అర్థమయ్యేలా చెబుతోంది.